# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్   సంపుటి : 1   సంచిక : 13  శుక్రవారం 23- 8-2024   పేజిలు : 4   వెల రూ.- 3




పశ్చిమాసియాలో

## సంక్షోభాలు ఆందోళనకరం

### యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు

### పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ

వార్సా,ఆగస్ట్23 **మనవెలుగు**

ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్య మైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చి మాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం

- మిగతా 2లో పేజిలో

అప్పులకుప్పగా మార్చి అనుయాయులకు పంపకం

దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.

పరివారాన్ని కాపాడుకునే పనిలోనే మోడీ

ఇడి కార్యాలయం ముందు ధర్నాలో సీఎం రేవంత్

బిఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని రైతులకు సూచన

అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ

**అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు.**




మిగతా 2లో

# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

## బిఆర్ఎస్ హయాంలో రైతులకు సమస్యలు లేవు

కాంగ్రెస్ రాగానే అన్నీ సమస్యలే

రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేదు

పాలమూరులో శ్రీనివాసగౌడ్, వనపర్తిలో నిరంజన్ ధర్నా



2లో

## రేవంత్ మోసం కాంగ్రెస్ పాపంలా మాఫీ

- రుణమాఫీపై నిజస్వరూపం బయటపడింది
- ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదు
- జనగామ ధర్నాలో హరీష్ రావు విమర్శలు

జనగామ,ఆగస్ట్23**మనవెలుగు**

రైతుల రుణమాఫీ విషయంతో సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని,మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో రుణమా ఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాల ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఓట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ



## త్వరలోనే డేటా రక్షణ నిబంధనలు



2లో

## ఆదాని మెగా కుంభకోణం పై విచారణ

- ⇨ జెపిసితో విచారణ జరిపించాలి
- ⇨ సెబీ ఛైర్మన్ రాజీనామా చేయాలి
- ⇨ మంత్రి కోమటిరెడ్డి డిమాండ్
- ⇨ గన్‌పార్క్ నుంచి ఇడి ఆఫీస్ వరకు ర్యాలీ
- ⇨ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు



హైదరాబాద్,ఆగస్ట్23 **మనవెలుగు**

తెలంగాణలో టీఆర్ఎస్ లేదు.. అది ఎప్పుడో బీజేపీలో కలిసిపోయిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈడి ఆఫీస్ ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. గన్ పార్క్ నుండి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు,

మిగతా 2లో

## రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

- రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలసి ఆందోళనలు
- గ్రామాల్లోకి రండి..రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది
- చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కెటిఆర్ సవాల్

హైదరాబాద్,ఆగస్ట్23 **మనవెలుగు**

రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.

మిగతా 2లో



మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శుక్రవారం 23 ఆగష్టు 2024

### బిఆర్ఎస్ హయాంలో
# రైతులకు సమస్యలు లేవు

మహబూబ్‌నగర్,ఆగస్ట్23 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకి సకాలంలో రుణమాఫీ, రైతు బంధు, విత్తనాలు అదజేశాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా తప్పుడు హామీలను చూసి రైతులు మోసపోయారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. షరతులు లేకుండా రైతుల రుణాలు మాఫీ(ఒనీజీని లిజీతిలిస) చేయాలని తెలంగాణ కూడలిలో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్దాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఇచ్చిన హామీలని మరిచిందన్నారు.
ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద వోట్లు పెట్టి మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం రకరకాల ఆంక్షలు పెడుతూ కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసారని తెలిపారు. రుణమాఫీ కాలేదని.. రైతు బంధు రాలేదని.. కనీసం పిండి సంచులు కూడా అందటం లేదని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బ్యాంకుల వద్ద రైతులు ఆందోళన చేస్తుంటే తిన్నది అరుగాక చేస్తున్నారని ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడుతున్నారని అనడం వారి అహంకారానికి నిదర్శమన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన చేస్తుంటే రాజకీయ దీక్షలు అంటున్నారు. పది ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో తెలంగాణ అభివృద్ధి చేస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను వెన్నక్కి తీసుకుపోయే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు.

## రేవంత్ మోసం..కాంగ్రెస్ పాపంలా మాఫీ



(మొదటి పేజి (తరువాయి)


చేస్తా అన్నడు. ఏ ఊర్లో నైనా వంద శాతం రుణ మాఫీ అయిందా? అని ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ మంత్రులే ఒప్పు కున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ మొత్తం కాలేదని, తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదగిరిగుట్ట నర్సింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదు. రైతుబీమా, రైతుబంధు ఇచ్చి చెరువులు నింపిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది? రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. అసెంబ్లీలో చర్చకు రేవంత్ రెడ్డి భయపడ్డాడని ఎద్దేవా చేశారు. అలాగే పోలీసులను హెచ్చరిస్తున్న మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే రుణమాఫీ చేయిస్తాం. ఆయన వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు.

## ఆదాని మెగా కుంభకోణం పై విచారణ

(మొదటి పేజి (తరువాయి)

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోమటి రెడ్డి మాట్లాడుతూ.. ఆదాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలన్నారు. సెబీ ఛైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలని, సెబీ ఛైర్మన్ రాజీనామా చేయాలని తెలిపారు. దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో ఈ ఆందోళన చేపట్టామన్నారు. మోడీ నల్లధనం తెస్తానని.. పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదన్నారు. అదానీ మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో చేర్చాడు మోడీ అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేద్దాం.. లేదంటే మోడీ ఈ దేశాన్ని నలుగురి చేతిలో పెట్టి నాశనం చేస్తారన్నారు. టీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయన్నారు. లేదంటే 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలిచేదన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ లేదన్నారు. అదానీ ఆస్తులు అక్రమంగా పెంచడంపై న్యాయవిచారణ జరగాలన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ తో విచారణ జరిపించాలన్నారు. మోడీని ఎవరు వ్యతిరేకిస్తే వాళ్లపై ఈడి దాడులు జరుగుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కానీ ఆదాని అక్రమాస్తులపై ఎందుకు విచారణ జరగడం లేదన్నారు.

### అచ్యుతాపురం ప్రమాదంపై
## థర్డ్ పార్టీ కీలక నివేదిక..



అమరావతి: అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ లైఫ్ సైన్సెస్ ప్రమాదంపై థర్డ్ పార్టీ కీలక నివేదికను వెలువరించింది. ఈ ప్రమాదం వెనుక యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం ఉందని థర్డ్ పార్టీ పేర్కొంది.గత ఏడాది ఇచ్చిన నివేదికలోనే సంస్థలో లోపాలను థర్డ్ పార్టీ నివేదిక ఎత్తి చూపించింది. పైప్ లైన్‌ను తరచూ తనిఖీ చేసే సిస్టమ్ వెంటనే ఫ్యాక్టరీలో ఏర్పాటు చేయాలని థర్డ్ పార్టీ నివేదిక గతంలోనే పేర్కొంది. అయినా సరే.. ఫ్యాక్టరీ యాజమాన్యం పట్టించుకోలేదు. థర్డ్ పార్టీ నివేదికను అమలు చేయాలని కనీసం ఫ్యాక్టరీ యాజమాన్యానికి సైతం ప్రభుత్వ అధికారులు చెప్పలేదని తెలుస్తోంది. పైప్ లైన్ నుంచి బుధవారం మధ్యాహ్నం సాల్వెంట్ లీక్ అయ్యింది. ఫ్యాక్టరీలోని మొత్తం పైప్ లైన్ నుంచి సాల్వెంట్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు అలముకున్నాయి.

# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

హైదరాబాద్,ఆగస్ట్23 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రు పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరాగాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది? ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నా రన్నారు. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. . బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు..




లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని మ ండిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్? తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా.

కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్దం. నెక్టు మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు.. ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్మికొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. 'ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందర పడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు.

రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డిపడ్డారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్దాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్దాలు చెబుతు న్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### పశ్చిమాసియాలో
## సంక్షోభాలు ఆందోళనకరం



దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కితో భేటీ అయ్యారు.

# త్వరలోనే డేటా రక్షణ నిబంధనలు

న్యూఢిల్లీ: వ్యక్తిగత డిజిటల్ డేటా పరిరక్షణ చట్టం ముసాయిదా నిబంధనలను నెలరోజుల్లోనే విడుదల చేస్తామని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ ప్రకటించారు.ప్రభుత్వం తొలుత డిజిటల్‌గా ఈ చట్టం అమలుపై దృష్టి పెట్టినట్టు.. అందుకు అనుగుణంగా నిబంధనలు రూపొందించినట్టు చెప్పారు"కార్యాచరణ సిద్ధమైంది. సంప్రదింపుల కోసం ముసాయిదా నిబంధనలను నెల రోజుల్లోపు ప్రజల ముందు ఉంచుతాం" అని మీడియా ప్రతినిధులకు వైష్ణవ్ తెలిపారు.

నిబంధనలకు సంబంధించి భాష సరళతరంగా ఉంటుందన్నారు. గోప్యత హక్కు అన్నది ప్రాథమిక హక్కుల్లో భాగమేనంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఆరేళ్ల తర్వాత.. 2023 ఆగస్ట్ 9న 'ద డిజిటల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు'కు పార్లమెంట్ ఆమోదం తెలపడం గమనార్హం.ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు యూజర్ల వ్యక్తిగత డేటా దుర్వినియోగాన్ని ఈ చట్టం అడ్డుకుంటుంది. వ్యక్తిగత డేటా సేకరణ, ప్రాసె సింగ్‌కు సంబంధించి నిబంధనలను కచ్చితగా అమలు చేయాల్సి ఉంటుంది. డేటా ఉల్లంఘన చోటుచేసుకుంటే రూ.250 కోట్ల వరకు జరిమాన చెల్లించే నిబంధన సైతం ఈ చట్టంలో భాగంగా ఉంది.

## రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

(మొదటి పేజి (తరువాయి)

. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమే నని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని




మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శుక్రవారం 23 ఆగష్టు 2024

# కాంగ్రెస్ రైతు రుణ మాఫీ బోగస్

- రైతులకు రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వంపై పోరాడుతాం
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



కరీంనగర్ ( మన వెలుగు ) ఆగస్టు 22 :
తెలంగాణ రైతంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాడుతామని మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు.గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నగర శాఖఅధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ హాజరైయ్యారు. మొదట దర్నా కార్యక్రమం ఆవరణలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. 2023 శాసనసభ ఎన్నికల్లో ఆచరణ సాధ్యం గాని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకే దఫాలో చేస్తా అని చెప్పి రైతులు వెంటనే వెళ్లి రెండు లక్షల రుణం తెచ్చుకొమ్మని చెప్పి చేతులెత్తేసిందని ..రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని అన్నారు . కాంగ్రెస్ రుణమాఫీ మొత్తం పంట రుణాలు రూ. 49,500 కోట్లు అయితే కాంగ్రెస్ అంచనా వేసింది రూ. 40,000 కోట్లు క్యాబినెట్ లో చెప్పింది రూ. 31,000 కోట్లు బడ్జెట్లో పెట్టిన నిధులు రూ. 26,000 కోట్లు విడుదల చేశామన్నది రూ. 17,933 కోట్లు చివరకు తెలంగా ణ రైతులకు చేరింది – రూ. 7,500 కోట్లు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 మాసాలు అయిం దని ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని 6 గ్యారంటీలు కూడా సరిగా అమలు కావడం లేదని ఫ్రీ బస్సు మాత్రం కేవలం 33 శాతం అయిందని అన్నారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ ది .. క్యాబినెట్ మంత్రుల తీరు పొంతన లేకుండా ఉందని రేవంత్ రెడ్డి 2లక్షల రుణమాఫీ పూర్తిగా చేశాంటారు. ఆయన మంత్రివర్గంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి రుణమాఫీ కాలేదని అంటారు... నిన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు 49 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉంది కానీ 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఒప్పుకున్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గ రూ.7,000 కోట్ల రుణమాఫీ జరిగిందని బ్యాంకర్ల సమావేశం లో అన్నారు. ఎవరి మాట నమ్మాలో తెలియక ప్రజలు ఆందో ళన చెందుతున్నారు. మంత్రులంతా కలిసి తెలంగాణ రైతం గాన్ని అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ కు భయపడే ప్రసక్తే లేదని ఇది ఉద్యమాల గడ్డ. ఉద్యమాలు, పోరాటాలు మాకు కొత్త కాదని...రైతులకు పూర్తి రుణమాఫీ చేసేదాకా ప్రభుత్వంపై పోరాటం చేస్తూ రైతులకు అండగా నిలుస్తాం అని అన్నారు. కేసీఆర్ వ్యవసాయ స్థిరీకరణ చేశాని.11 విడతల్లో 70 వేల కోట్లు రైతు బంధు ఇచ్చారని అన్నారు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆగస్టు నెలలో 44 వేల చెరువులు కుంటలు మత్తళ్ళు దూకాయని కానీ ఇప్పుడు నాలుగు చెరువులు కూడా నిండలేదని అన్నారు .. గ్రామీణ ప్రాంతాల్లోని కరెంటు, నీళ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని రైతులు బిఆర్ఎస్ ప్రభుత్వ న్నీ ఎందుకు కోల్పోయామని ఐదేళ్లు ఎలాగడుస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు , సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ,నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ , ఫ్యాక్స్ చైర్మన్లు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి ,తోట తిరుపతి ,కాసారపు శ్రీనివాస్ , జమీలుద్దీన్, కార్పొరేటర్లు గందే మాధవి ,ఎడ్ల అశోక్,బోనాల శ్రీకాంత్ , మహిళా నాయకురాలు కర్రెపావని ,బత్తిని కీర్తి లత ,రుద్ర రాధ ,గంటల రేణుక ,గంగాధర చందు ,సుంకిశాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం శ్రేయస్సు కోసం తపించిన మహనీయుడు , స్ఫూర్తి ప్రదాత రాజ బహద్దూర్ వెంకటరాంరెడ్డి

## బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) ఆగస్టు 22 :
సమాజ శ్రేయస్సు కోసం తపించిన మహనీయుడు, విద్యాదాత, స్ఫూర్తి ప్రదాత రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడా రు . కరీంనగర్ లోని ఆర్ బి వి ఆర్ ఆర్ చౌరస్తా లో గురువారం రోజున రాజా బహదూర్ వెంకట రామ రెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. ఇట్టి జయంతి వేడుకల్లో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని రాజా బహదూర్ వెంకట రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మెరుగైన మార్పు సాధ్యమని , సొంత నిధులతో విద్యా సంస్థలు నెలకొల్పి ఎందరికో విద్యాప్రదా తగా నిలిచిన మహానుభావుడు రాజబహద్దూర్ వెంకటరాం రెడ్డి అని కొనియాడారు. జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన నిరాడంబర వ్యక్తి, ఈ తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. హైదరాబాద్ లో శాంతి సామరస్యాన్ని పెంపొందించిన గొప్ప అధికారిగా వెంకటరాంరెడ్డి కి పేరుందని, ఆయన సమాజానికి చేసిన సేవ, కృషి మరవలేనిదన్నారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసి విద్య కోసం వచ్చిన ఎంతోమందికి ఆశ్రయం కల్పించిన గొప్ప మహనీయుడన్నారు. . నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో నాయకత్వం వహించిన చాలామంది, రెడ్డి హాస్టల్ లో ఉండి విద్యను అభ్యసించిన వారేన్నారని , . సాయుధ పోరాట నాయకుడు రావి నారాయణరెడ్డి నుంచి పూర్వ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వరకు ఎంతో మంది మహనీయులు రెడ్డి



హాస్టల్ లో ఉండి చదువుకున్నారని, . వెంకటరాంరెడ్డి సంపాదించిన ప్రతిపైసా పేదల కోసమే వెచ్చించారన్నారని తెలిపారు. సంఘసేవకునిగా, విద్యాదాతగా, కులమతాలకు అతీతంగా విశేష సేవలు అందించిన వెంకటరాంరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ మహనీయుడు రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలొ బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనకొండ నాగేశ్వర్ రెడ్డీ బిజేపి ఎలాక్షన్ మేనేజ్ మెంట్ కన్వినర్ బండా రమణ రెడ్డి బిజేపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారయణ రెడ్డి కిసాన్ మొర్చ రాష్ట్ర నాయకులు మోతే గంగారెడ్డి జితేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులు చీత్కరించినా ఇవేం డ్రామాలు

- రైతు రుణమాఫీ చేస్తే కంటగింపేందుకు
- రైతులు బాగుపడద్దా..
- బిఆర్ఎస్ ను ప్రజలు ఎప్పుడో మర్చిపోయారు
- ఇక జన్మలో నమ్మే పరిస్థితి లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కొత్త డ్రామాలి
- 10 ఏళ్ల పాలనలో రైతులను గోస పెట్టలేదా..?
- అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు ఉనికి కోసం ప్రాకులాట సబబేనా
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 22 :
గత బిఆర్ఎస్ పాలకులు పదేళ్ల కాలంలో ఏనాడు రైతులను, రైతు సంక్షేమాన్ని పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. ఎన్నికల్లో రైతులు చీత్కరించిన మళ్లీ కొత్త డ్రామాలు వేస్తున్నారని విమర్శించారు. మీరు 10 ఏళ్ల కాలంలో చేయని రుణమాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 8 నెలల కాలంలో చేస్తే మీకు కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. రైతులు బాగుపడడం మీకు ఇష్టం లేదా అని ధ్వజమెత్తారు. గురువారం మీడియాకు వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు. రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నాయకులు ధర్నాల పేరిట కొత్త డ్రామాకు తెరతీసారని ఆరోపించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతు సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకో లేదని మండిపడ్డారు. 10 సంవత్సరాల కాలంలో 20 వేల కోట్ల రుణమాఫీని సక్రమంగా చేయని అసమర్థులు మీరు కాదా అని ప్రశ్నించారు. ఐదారు విడతల్లో మీరు చేసిన రుణమాఫీ రుణాలకు వడ్డీలు కట్టడానికే సరిపోయాయని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పదేళ్ల కాలంలో 20వేల కోట్లు కూడా రుణమాఫీ సరిగా చేయలేక పోయారని ధ్వజమెత్తారు. రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 8 నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 31 వేల కోట్లతో రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే రికార్డు అని పేర్కొన్నారు. రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటు న్నారని, ఇది బిఆర్ఎస్ వారికి నచ్చడం లేదని తెలిపారు.చిన్న చిన్న సాంకేతిక కారణాలవల్ల కొంతమందికి రుణమాఫీ జరగలేదని, త్వరలోనే రైతులందరికీ రుణమాఫీ జరుగుతుం దని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. బీఆర్ఎస్ నాయకుల వైఖరిని రైతులు సైతం చీత్కరించుకుం టున్నారని మండిపడ్డారు. ధర్నాల పేరిట రైతులను ఇబ్బందుల గురి చేయవద్దని సూచించారు. రైతులు సైతం బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులకు రైతులు బాగుపడడం కంటగింపుగా మారిందని చెప్పారు.రైతుబంధు పేరిట 25 వేల కోట్ల రూపాయలు అప్పనంగా గత బిఆర్ఎస్ పాలకులు ఖర్చు పెట్టారని ఆరోపించారు. బడా భూస్వాము లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అడవులు, గుట్టలు పడావున్న భూములకు ఇష్ట రాజ్యాంగ రైతుబంధు పంచి పెట్టారని ఆరోపించారు. వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియో గం చేశారని విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులను రైతులు ప్రజలు జన్మలో ఇక నమ్మరని,



ఉనికిని చాటుకునేందుకే ధర్నాల పేరిట డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిఆర్ఎస్ ను ఎప్పుడో మర్చిపోయారని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతును రాజు చేయడం ఏ లక్ష్యంగా ముందుకు సాగుతుందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# రైతుల ఉసురు పోసుకుంటే....కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండవు

- రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులకు శఠగోపం పెట్టిన రేవంత్ సర్కారు
- ంతులకు రైతుభరోసా ఇస్తామని మోసం చేశారు
- స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు తెల్లరేషన్ కార్డు ఎలా ఉంది
- లక్షన్నర రుణమాఫీ ఎలా అయింది
- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 22 :
రైతుల ఉసురు పోసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతు లుండవని..ఎద్దు ఏడిస్తే ఎవుసం నిలువదు...రైతు కన్నీరు పెడితే రాజ్యం నిలువదని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి ధర్నా కార్య క్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో డిసెంబరు 9న 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు రైతులకు పూర్తి స్థాయి లో రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుందని అన్నారు.తెలంగాణ లో 40శాతం మందికి కూడా రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ పాలన లో సాగునీళ్లు లేక పొలాలన్ని బీళ్లు ఉండేవని వర్షం పడితేనే పత్తి పంట సాగయ్యేదని 2014 లో కేసీఆర్ సీఎం అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల ఎకరాలకు సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రైతుబంధు ద్వారా ఎకరాకు 10వేల సాయం అందించి రైతులను ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని రైతురుణమాఫీ చేస్తామని పూర్తి స్థాయిలో చేయలేదని, రైతుభరోసా ద్వారా 7500 ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు తెల్లరేషన్ కార్డు ఎలా ఉందని, ఎమ్మెల్యే కు మానకొండూర్ మండలం దేవంపల్లి సొసైటీలో 1.50లక్షల రుణమాఫీ అయిందని...కానీ సామాన్య రైతులకు మాత్రం రుణమాఫీ కావడం లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు





ఇప్పటి వరకు 9లక్షల రైతుబంధు డబ్బులు రావడం జరిగిందని అన్నారు. అత్యంత నిరుపేద అయిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు రోజు కంట్రోల్ బియ్యం తినుకుంటూ బ్రతుకున్నారు

కాబట్టి తెల్లరేషన్ కార్డు ఉందని...అందుకే ఎమ్మెల్యే కు లక్షన్నర రుణమాఫీ అయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసేంత వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శుక్రవారం 23 ఆగస్టు 2024

# సౌదీలో గుండెపోటుతో మెట్ పల్లి వాసి మృతి

## రామస్వామి మృతదేహాన్ని ఇండియాకు తెప్పించాలనికుటుంబ సభ్యుల ఆవేదన



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) ఆగస్టు 22 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన అల్లె రామస్వామి ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాకు వలస వెళ్లాడు. సౌదీలోని రియాద్ పట్టణంలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత శనివారం అల్లె రామస్వామికి గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రామస్వామికుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు. మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు. మృతుని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలిఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లి గుండెపోటుతో మృతిచెందిన అల్లె రామస్వామి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని ప్రవాసిమిత్ర లేబర్ యూనియన్ నాయకులు బత్తిని రాజా గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గల్ఫ్ మృతులు, బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రవాసి భారతీయ భీమాయోజనలోసహజ మరణాన్ని చేర్చాలన్నారు.

# 9వ డివిజన్ బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నేతలు



కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 22 :
కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ లో జరిగిన బంజారా తీజ్ ఉత్సవాల్లో బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బంజారా తీజ్ ఉత్సవాలు జరుపుకుంటున్న సోదర సోదరీమణులందరికీ బిజెపి పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. స్థానిక నేత రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసుపు లేటి శివానందం, మాసం గణేష్, కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, తనకు సాయి కృష్ణ , అనిల్ నాయక్ 9వ డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ



రామగుండం, ( మన వెలుగు ) ఆగస్టు 22 : పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ లోని పోలీసు వాహనా ల పనితీరు, వాటి నిర్వహణను గురువారం సీపీ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోన్ పరిధిలో పోలీస్ స్టేషన్లలో పోలీస్ వాహనాలు నిరంతరంగా, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తు న్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని వాహన డ్రైవర్లకు ఆదేశించారు.

# 76 సంవత్సరాల వృద్ధురాలిని ఇబ్బంది పెడుతున్న ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 22 : మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన బిరుదు రాజు లక్ష్మి 76 సంవత్సరాల వృద్ధ మహిళను మేడిపల్లి మండల ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తన పేరుపై ఉన్న రెండు గుంటల భూమి కొరకు ఎన్నిసార్లు ఆఫీసు చుట్టూ తిరిగిన సిబ్బంది కనికరించడం లేదు వివరాల్లోకి వెళితే కట్లకుంట గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 73 లో గల తొమ్మిది గుంటల భూమి భర్త బిరుదు రాజు వెంకటయ్య నుండి సక్రమించినది ప్రధానమంత్రి కిషన్ యోజన మరియు కెసిఆర్ రైతుబంధు వస్తూ ఉండేవి అట్టి రూపాయలు మరియు ప్రభుత్వం ఇచ్చే పింఛను రూపాయలతో కాలం వెళ్లదీస్తూ వచ్చేది అట్టి భూమిని అమ్మినావు అంటూ గత రెండు సంవత్సరాల నుండి పీఎం కిసాన్ యోజన రైతుబంధు ఇవ్వడం లేదు ఇట్టి విషయము ప్రజావాణి యందు దరఖాస్తు చేసిన తిరిగి ఎమ్మార్వో కు పంపడం వీరు ఎంక్వయిరీ చేసినట్లు రిపోర్టు ఇవ్వడం మామూలు అయినది అసలు రికార్డులు తారుమారు చేసి బిరుదు రాజు వెంకటయ్య మరియు సత్తయ్య పేరు పై గల భూమిని కబ్జాలో ఉన్న వారు వారి సంతానము పై పట్టా చేశారు. ప్రతి విషయం తెలియని బిరుదు రాజు లక్ష్మి కేవలం రెండు గుంటలే అనుకుని తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన పట్టాదారు పాసు పుస్తకంలో గల రెండు గుంటల భూమి రూపాయలు ఇప్పించగలరని కలెక్టర్ తో మొరపెట్టుకున్నారు పైన తెలిపిన 31 గుంటల భూమి పై మండల ఎమ్మార్వో కు బాధితురాలి కొడుకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. వృద్ధురాలు అని చూడకుండా ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది కబ్జాలో ఉన్న వారి పై కోర్టులో ఫిర్యాదు చేసి కొట్లాడి సంపాదించుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నాడని, మండల రెవెన్యూ సిబ్బంది కబ్జాదారుల వద్ద నుండి లంచాలు తీసుకొని బాధితురాలు ఉన్న రెండు గుంటల భూమి కూడా లేకుండా చేస్తున్నారని ఆరోపణ తన పేరుపై పట్టాదారు పాసుపుస్తకం లో ఉన్న రెండు గుంటల భూమిని సైతం మాయం చేసే ఆలోచనలో ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది కాళ్ళ వేళ్ళ పడ్డ వృద్ధురాలు అని చూడకుండా రికార్డులు మాయం చేస్తున్నారని తమ కుటుంబ సభ్యుల సంతకము లేకుండా పట్టాదారు కుటుంబానికి తెలుపకుండా కబ్జాలో ఉన్నవారికి ఎలా పట్టా చేస్తారు అని బిరుదు రాజు లక్ష్మి ఆరోపించారు జగిత్యాల కలెక్టర్ స్పందించి తనకు, నీవు కలెక్టర్ దగ్గరికి ఆర్డిఓ దగ్గరికి ఎక్కడికి వెళ్లినా ఫైలు నా వద్దకే వస్తది అని



అంటున్న ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది. తమకు న్యాయం చేయాలని కోరుచున్నారు

# గల్ఫ్ మోసాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన మరియు శిక్షణ సదస్సు

- విదేశాల్లో ఉద్యోగాల,ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెన్సీ, ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దు
- ఏజెన్సీ, ఏజెంట్ల చే మోసపోయేన బాధితులు నిర్భయమగా పోలీసులను సంప్రదించండి
- జిల్లా ఎస్పి అశోక్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 22 : జిల్లాలో జరుగుతున్న గల్ఫ్ మోసాల నివారణ మరియు పాటించవలిసన నియమాల గురించి నిరుద్యోగ యువతకు,బాధితులకు మరియు ఏజెంట్లకు ఈరోజు స్థానిక సుమంగళి గార్డన్ లో పోలీస్ శాఖ మరియు ప్రొటెక్టర్ ఆఫ్ ఏమిగ్రాంట్స్ హైదారాబాద్, మినిస్ట్రీ ఆఫ్ ఎక్సటర్నల్ ఎఫైర్స్ వారి ఆద్వర్యంలో అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ....గల్ఫ్ ఏజెన్సీలు, ఏజెంట్ లు ఇమిగ్రేషన్ యాక్ట్ 1983 నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని సూచించారు. ఏజెన్సీలు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీల వివరాలు, జీతభత్యాలు మరియు ఇతర సమాచారాన్ని అభ్యర్థులకు సరిగ్గా తెలపాలని సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు ప్రభుత్వ లైసెన్స్ గల ఏజెన్సీల ద్వారా మాత్రమే వీసాను పొందాలని సూచించారు.గల్ఫ్ కి వెళ్లే నిరుద్యోగ యువకులు అత్యవసర సమయంలో హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్





1800113090 లేదా 7428321144 వాట్సాప్ ద్వారా సంప్రదించి సందేహాలను అమృతం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ లైసెన్స్ లేని ఏజెంట్లు తక్షణమే లైసెన్స్ ను పొంది నిబంధనలకు లోబడిపని చేయాలిని సరైన వీసా, డాక్యుమెంట్ లేనిది నిరుద్యోగ యువతను గల్ఫ్ దేశాలకు పంపించకూడదని ,నిబంధనలను పాటించని ఏజెన్సీలు మరియు ఏజెంట్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అభ్యర్థ లు ఏజెన్సీలచే మోసపోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించారు. ఈ సందర్భంగా ఇమిగ్రేషన్ అదికారులు ఇమిగ్రేషన్ యాక్ట్ నియమనిబంధనల గురించి వివరిస్తూ, గల్ఫ్ ఏజెన్సీలు మరియు ఏజెంట్లు మరియు నిరుద్యోగ యువకులు బాధితులు అడిగిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు రఘు చందర్,ఉమామహేశ్వర రావు, రవీంద్ర కుమార్ ,రంగ రెడ్డి, సి.ఐ లు, ఎస్.ఐ లు ఏజెన్సీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి

## ఆగస్ట్ 23 బ్లాక్ డే

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) ఆగస్టు 22 : తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఆగష్టు 23న నిర్వహించే బ్లాక్ డే ని విజయవంతం జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ ఆగస్టు 23న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరు తప్పనిసరిగా నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు కావాలని, భోజన విరామ సమయంలో జీ.ఓ. 28 ప్రతులని దగ్ధం చేయాలని, సాయంత్రం నాలుగు గంటలకు అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కు దగ్గర లోని జయ శంకర్ విగ్రహం దగ్గర 28 ప్రతులని దగ్ధం చేసే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తీర్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన కొత్తలో పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ నుంచి మీ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు సీపీఎస్ ను కొనసాగిస్తారా, పాత



పెన్షన్ ను పునరుద్ధరిస్తారా అని లేఖ పంపితే ఉద్యోగుల స్నేహ పూర్వక పార్టీ అనే ఆనాటి ప్రభుత్వం ఉద్యోగులతో గాని ఉద్యోగ సంఘాలతో కానీ చర్చించకుండానే సీపీయస్ విధానంలోనే కొనసాగిస్తామని 2014 ఆగస్టు 23న జీవో ఎం. ఎస్. నెంబర్ 28 ద్వారా ఉత్తర్వులు ఇచ్చి తెలంగాణ ఉద్యోగులను నిండా ముంచారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన నాడు ఉన్న సీపీయస్ ఉద్యోగులు లక్ష పదిహేడు వేల మందికి ఒక్క ప్రభుత్వ ఉత్తర్వుతో అందరి నోట్లో మట్టి కొట్టారని, గత ప్రభుత్వం సీపీయస్ విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న రోజుకు నిరసనగా ఆగస్టు 23ని ఉద్యోగుల పాలిట చీకటి రోజుగా భావించి బ్లాక్ డే జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని మాట ఇచ్చిందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం లేని సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణకు కాలయాపన చేయకుండా వెంటనే సీపీఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు మ్యాన పవన్ కుమార్,సర్వ సతీశ్,గొల్లపల్లి మహేష్ గౌడ్, బోగ శ్రీనివాస్, జనార్దన్,వీరబత్తిని శ్రీనివాస్, బండారి సతీశ్, మాచర్ల మహేష్,సిర్ర శ్రీనివాస్, రాజేశం,శంకర్, రవి,రాము తదితరులు పాల్గొన్నారు